క్లుప్తంగా

ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు : రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవదర్ధక శాఖ ఏడీ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో రైతులకు, నిరుద్యోగులకు ఎన్ఎల్ఎం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొర్రెలు, మేకలు, కోళ్ళు, పందుల పెంపకం, పశుగ్రాసం, పశు దానా తయారీ రంగంలో అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే యూనిట్లను బట్టి 50 శాతం రాయితీతో రూ. 10 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు ప్రభుత్వం రుణాలు అందిస్తుందని తెలిపారు. ఎన్ఎల్ఎం ద్వారా గ్రామీణ స్థాయిలో పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిని పెంచుకుని అధిక ఆదాయం పొందడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి, డాక్టర్ ప్రదీప్, ఏపీ మాస్‌ప్రాజెక్ట్ మేనేజర్ భార్గవి, సీఈవో ప్రత్యూష, పూజిత తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షిద్దాం

పీలేరు : హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి నడుం బిగించాలని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు మల్లికార్జునశెట్టి అన్నారు. శనివారం పీలేరులో శౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. పట్టణంలో పెద్ద ఎత్తున జై రామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ కుతంత్రాల నుంచి మన ధర్మాన్ని, జాతిని, హిందూ ధర్మ సంస్కృతులను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంలో సమాజాన్ని, యువతను అప్రమత్తం చేయడానికి దేశవ్యాప్తం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి సొసైటీ భూమి

బి.కొత్తకోట: హార్సిలీహిల్స్ కో–ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటికి చెందిన భూమిని టూరిజం శాఖకు అవసరమని కలెక్టర్ కోరుతున్నట్లు సొసైటీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి శనివారం తెలిపారు. గతనెల 30న హార్సిలీహిల్స్‌పై జరగాల్సిన మహాజన సభకు సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ మహాజన సభ ఆదివారం మదనపల్లెలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి మీటింగ్ హాలులో నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి తెలిపారు. ఈ సభలో ప్రధానంగా మూడు అంశాలపై చర్చించనున్నట్లు ఆయన సభ్యులకు పంపిన సమాచారంలో తెలిపారు. కొండపైన సొసైటికి చెందిన సర్వేనంబర్ 540లోని భూమిని అప్పగిస్తే పర్యాటక అభివృద్ధికి వినియోగిస్తామని కలెక్టర్ కోరినట్లు తెలిపారు. దీనిపై సభ్యులంతా విస్తృతంగా చర్చించాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే రిజిష్టర్ అయిన ప్లాట్లు, డాక్యుమెంట్లు ఉన్న వాటిపై నడుస్తున్న కోర్టు కేసులు, ఇతరా వ్యవహారాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

శ్రీ లక్ష్మీనరసింహుడికి ప్రత్యేక పూజలు

గుర్రంకొండ: మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం టీటీడీ వారి ఆధ్వర్యంలో ఆలయంలోని స్వామివార్లకు ఉదయాన్నే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈసందర్భంగా స్వామివారిని రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారిని సేవించుకొన్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

గర్నిమిట్ట పీహెచ్‌సీకి రిఫ్రిజిరేటర్ వితరణ

కేవీపల్లి : మండలంలోని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జెడ్పీటీసీ గజ్జెల శృతి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీనారెడ్డి రిఫ్రిజిరేటర్ వితరణ చేశారు. శనివారం ఆస్పత్రి సిబ్బందికి రిఫ్రిజిరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రేష్మ మాట్లాడుతూ ఆస్పత్రి సిబ్బంది, ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా రిఫ్రిజిరేటర్ అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ రమణమ్మ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, యర్రంరెడ్డి, గౌస్, వేణుగోపాల్‌రెడ్డి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

మదనపల్లె సిటీ: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్‌రిబ్బన్ కో ఆర్డినేటర్ గురుమూర్తి ఆధ్వర్యంలో శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దంత సమస్యలతో విద్యార్థులు బాధపడుతున్నారన్నారు. వీరి కోసం యాపిల్ డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ నికిత విద్యార్థులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు మోహాన్‌వల్లి, ఖాజావల్లి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

మదనపల్లె : పేదల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని రామారావు కాలనీ యూపీహెచ్‌సీ పరిధిలోని 3,4,5 వార్డు సచివాలయాల పరిధి, మండలంలోని కోళ్లబైలు–1 సచివాలయం పరిధిలో బయ్యారెడ్డికాలనీలోని ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ రెడ్డెమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ నూర్‌ఆజంలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. క్యాంపులో ఐదుగురు స్పెషలిస్ట్ డాక్టర్లతో హెల్త్‌క్యాంపు నిర్వహించి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డీఈ బండపల్లిశిరీషా, ఎంపీడీఓ భానుప్రసాద్, డీఎస్పీ కేశప్ప, సీఐ సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులు, వెలుగు చంద్ర, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరురఫీ పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్యసురక్ష కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా.



ములకలచెరువు: అంగన్‌వాడీ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

543 మందికి వైద్య సేవలు

పీలేరు రూరల్ : మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 543 మందికి వైద్య సేవలు అందించినట్లు మండల ప్రత్యేకాధికారి నాగరాజ తెలిపారు. శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యసేవల తోపాలు పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపడీవో డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి, డాక్టర్ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప, మహేశ్వరి, ఏఎంసీ వైస్‌చైర్మన్ రమేష్‌రెడ్డి, సర్పంచ్ హరిణి, సురేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

కలికిరి: పేదలకు మెరుగైన వైద్య సేవలందివ్వడానికి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష తీసుకువచ్చిందని జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. మండలంలోని కలికిరి–4 గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి హాజరైన జెడ్పీటీసీ సభ్యురాలు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 28 మందిని వివిధ రకాల జబ్బులకు సంబంధించి ఆరోగ్యశ్రీకి రెఫర్ చేసినట్లు డీపీఎంఐ డాక్టర్ లోకవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగయ్య, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యసేవలు

తంబళ్లపల్లె: ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటివద్దకే గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ అన్నారు. శనివారం కోటకొండ యూపీ పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్లు అనుపమ, ఆశాలత, రుమిసింగ్లు పలు రక్షల వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్, జిల్లా అధికారి సందప్ప మెడికల్ క్యాంపును సందర్శించి డాక్టర్లు , వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు అరుణ, తులసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కవిత, ఎంపీడీవో సురేంద్రనాథ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష

వాల్మీకిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు వరం వంటివని తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్ అన్నారు. శనివారం మండలంలోని గండబోయనపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ గుర్రప్ప మాట్లాడుతూ విద్య, వైద్యాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. శిబిరంలో సుమారు 280మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

పేదలపాలిట వరం

ములకలచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరంగా మారిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మద్దినాయునిపల్లి –2 సచివాలయ పరిధిలోని కురవపల్లెలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాధవరెడ్డి, ఎంపీపీ సాయిలీలా, సర్పంచు క్రిష్టప్ప, ఎంపీటీసీ సుధాకర్, నాయకులు సుబ్బిరెడ్డి, కేశవరెడ్డి, బాబురెడ్డి, బయ్యారెడ్డి,హరి, ప్రతాప్‌రెడ్డి, రామిరెడ్డి, అధికారులు ఉన్నారు.

ప్రజల వద్దకే వైద్యసేవలు

పెద్దమండ్యం: ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజల వద్దకే వైద్యసేవలు తీసుకొచ్చినట్లు ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని కోటకాడపల్లె ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్యసేవలను అధికారులతో కలిసి ఎంపీపీ పరిశీలించారు. ఎంపీడీవో శ్రీధర్‌రావు, సిహెచ్‌వో క్రిష్టయ్య, సర్పంచ్ భూదేవి, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామ రక్ష

గుర్రంకొండ: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష లాంటి పథకమని జెడ్పీటీసీ సభ్రీన్ ముక్తియార్, ఎంపీడీఓ వెంకటేశులు అన్నారు. శనివారం మండలంలోని టి.పసలవాండ్లపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని 370 మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, వైద్యాధికారులు రవీంద్ర, చైతన్య, సర్పంచ్ గోపాల్‌నాయుడులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జగనన్న ఆరోగ్య సురక్ష

కలకడ : జగనన్న సురక్ష ప్రతి ఇంటి వరంగా మారిందని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. శనివారం మండలంలోని కె.బాటవారిపల్లె సచివాలయం పరిధిలో ఇంటింటికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యసిబ్బంది నమోదు చేసిన ఆరోగ్య సూత్రాలు, నమోదు వివరాలను అందజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పీలేరు రూరల్ : ఇందిరమ్మ కాలనీలో వైద్య శిబిరం.



తంబళ్లపల్లె: వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ .



కలకడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్డు అందజేస్తున్న ఎంపీపీ

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మదనపల్లె సిటీ: పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని గ్రీన్‌వ్యాలీ డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ప్రకృతి పరిరక్షణ–ప్లాస్టిక్ నిర్మూలన–ఓజోన్ పొర రక్షణ, హరిత విప్లవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో గ్రీనరీ తగ్గిపోతుందని, గ్లోబల్‌వార్మింగ్ పెరుగుతుందన్నారు. ప్రకృతిలో గాలి,నీరు భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హరిత విప్లవం సాగించాలని ఇందుకు అందరూ నడంబిగించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం మానాలని, చేతి సంచులు వాడాలన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి, అధ్యాపకులు మోహాన్‌వల్లి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సేగు రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ



మాట్లాడుతున్న మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి

తంబళ్లపల్లె: అడవులు, వన్యప్రాణులను సంరక్షించినప్పుడే మానవ మనుగడకు దోహదపడుతోందని మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి తెలిపారు. శనివారం కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలలో భాగంగా వన్యప్రాణ సంరక్షణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఏబీవోలు రామ్‌రాజ్, రెడ్డివరప్రసాద్‌లు వన్యప్రాణుల సంరక్షణ చట్టం గురించి తెలియజేశారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

వాల్మీకిపురం: స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం బెంగళూరుకు చెందిన లయన్స్ క్లబ్, ఎమ్మెస్ రామయ్య మెడికల్ కాలేజ్ సహకారంతో షిరిడిసాయి బాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుంచి నవంబరు 11వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో ఇచ్చిన ప్రభుత్వ పథకాలు, ప్రస్తుతం జగనన్న పాలనలో అందిస్తున్న ప్రభుత్వ పథకాలను పోల్చుతూ ప్రజలకు వివరించాల్సి ఉంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని లేనివిధంగా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తుందన్నారు. ఆర్థిక వనరులు లేని కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పార్టీ అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో పల్లె నిద్రలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి, గత టీడీపీ హయాంలో అందించిన పథకాలు, గత నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో వైఎస్సార్‌సీపీ అందిస్తున్న పథకాలను వివరించాలన్నారు. సర్పంచ్ గంగులమ్మ, మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, వైఎస్ ఎంపిపి వెంకటరమణ, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, సింగల్ విండో అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, ఉపసర్పంచ్ కేశవరెడ్డి,నాయకులు ఆనంద, రవి, నాగరాజ, రాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌దే

కలికిరి: ఇచ్చిన హామీలలో 99 శాతం హామీలు అమలు చేసిన ఘన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుంది. ప్రజలు మరోసారి ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ ఇందిరమ్మకాలనీలో శనివారం ఆయన ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందచేశారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ప్రజలను విచారించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే అందుకు గల కారణాలపై వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందిని వివరణ కోరారు. వలంటీర్లు సేవా దృక్పథంతో తమ పరిధిలోని ప్రజలకు సేవలందివ్వాలని, అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమానికి దూరం కాకుడదన్నారు. ముఖ్యమంత్రి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, సర్పంచ్ వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, ఎంపీటీసీ సభ్యుడు భోగేష్, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడి హరి, మధుసూదన్ రెడ్డి, ఎంఐ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందాం

– ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : రానున్న ఎన్నికల్లో అందరం సమష్టిగా కార్యోన్ముఖులు అయ్యి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పట్టణంలోని సొసైటీకాలనీ టీఎస్ బంగ్లాలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా అధ్యక్షతన నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలకు ఆంధ్రాకు జగనే ఎందుకు సీఎం కావాలంటే ।? పై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమ ఉద్దేశాన్ని పీకే టీం సభ్యులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..టీడీపీ హయాంలో మదనపల్లె నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు దొరికిన చోట దొరికినట్లుగా ప్రజాధనాన్ని కాజేసి అవినీతిలో మునిగితేలారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీం అస్లాం, జెడ్పీటీసీలు ఉదయ్‌కుమార్, సీహెచ్.రామచంద్రారెడ్డి, ఎంపీపీలు రెడ్డెమ్మ, కుసుమకుమారి, నరసింహులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, నూర్‌ఆజం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు దండుకరుణాకర్‌రెడ్డి, సదాశివరెడ్డి, నందకిశోర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు పోతబోలునాగరాజ, మునిశేఖర్, బావాజీ, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి ఆవశ్యకతను తెలియజేయాలి

కలకడ : ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి ఆవశ్యకతను తెలియజేసే బాధ్యత మనం అందరిపై ఉందని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణ రెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్, గృహసారథులు, వలంటీర్‌ల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.

ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

కురబలకోట: ప్రతి గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) అనే కొత్త కార్యక్రమాన్ని సీఎం ప్రవేశపెట్టారని, ఇందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కేడర్ సంసిద్దులు కావాలన్నారు. కురబలకోటలో నియోజక వర్గ స్థాయిలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ నాయకలతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, నాయకులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూల వైఖరితో ఉన్నట్లు స్పష్టమైందన్నారు. రాష్ట్రంలో సీఎంగా మళ్లీ జగనే రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జగన్ వస్తే ఏమవుతుంది..రాకపోతే ఏమవుతుంది అనే విషయాలను ఈకొత్త కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

వాల్మీకిపురం: స్థానిక శ్రీ పట్టాభిరామాలయంలో శనివారం శ్రీరాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామి వారికి అర్చన, అభిషేకం, తోమాలసేవ తదితర కార్యక్రమాల అనంతరం విశేష అలంకరణలో ముస్తాబైన ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో సంప్రదాయ బద్ధంగా తీసుకెళ్లి ఆశీనులను చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చివరగా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలతో కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఏడీ సమగ్ర విచారణ

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థకు గ్రూపు లీడర్లు 300 మంది మహిళా సభ్యుల నుంచి వసూలు చేసి బ్యాంకుకు జమ చేసిన రూ.1.80 లక్షల సొమ్మును తిరిగి బాధిత మహిళలకు చెందేలా చొరవ చూపాలని చంద్రకళ, నాగలక్ష్మి జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన పలువురు మహిళలు ఇచ్చిన అర్జీని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఏడీ దీక్షాకుమారికి సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఆమెతో పాటు ఏవో ప్రేమలత, టెక్నికల్ ఏవో ఝాన్సిలక్ష్మిలు పీటీఎంకు చేరుకుని విచారణ చేపట్టారు.

రైతుల కోసం రాయితీ ట్రాక్టర్లు

పీలేరు రూరల్ : రైతులు రాయితీ ట్రాక్టర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పీఎస్ఆర్ సంస్థ ఎండీ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక తిరుపతి రోడ్డు ఎస్కార్ట్స్ కంపెనీ పవర్ ట్రాక్ ట్రాక్టర్స్ షోరూం వద్ద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ 80 సంవత్సరాలుగా రైతులకు ఉపయోగపడే విధంగా ట్రాక్టర్లు, పరికరాలు తయారు చేస్తూ రైతు వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని తెలిపారు. 50 హెచ్‌పీ, 45 హెచ్‌పీ ట్రాక్టర్లు రాయితీలో రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌చార్జి కార్తిక్, పీలేరు బ్రాంచ్ మేనేజర్ మద్దెల రఘునాథ్, డీలర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల తనిఖీ

పీలేరు : ఉపాధ్యాయులు పాఠశాలకు వేళకు రావాలని డీవైఈవో ఆనందరెడ్డి అన్నారు. శనివారం కోటపల్లె జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్‌లు, నోట్ బుక్ ఉపాధ్యాయులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఉపాధ్యాయులు అటెండెన్స్ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు.